www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 6 డిసెంబరు 2025

గుర్తు తెలియని వాహనం ఢీ

10 గొర్రెలు మృతి

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం - క్రిష్ణగిరి జాతీయ రహదారిలోని బిరదునపల్లి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో పది గొర్రెలు మృతి చెందగా మరికొన్ని గాయ పడ్డాయి. 50 గొర్రెలను రోడ్డు దాటిస్తుండగా మితి మీరిన వేగంతో వచ్చిన గుర్తు తెలియని వాహనం గొర్రెలపై దూసుకెళ్లింది. ప్రమాదంలో పది గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా మరో 10కి పైగా గొర్రెలు గాయపడ్డాయి. తన కళ్లెదుటే గొర్రెలు దుర్మరణం చెందడంతో రైతు కన్నీరు మున్నీరుగా వినిపించడం అందరినీ కలచివేసింది.

పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి

- డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలి
- కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: పిల్లల అభివృద్ధి విషయంలో పిల్లల తల్లిదండ్రులు భాగ స్వాములు కావాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. చిత్తూరు మండలం రూరల్ పరిధి లోని తుమ్మింద గ్రామం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో మెగా పిటిఎం 3.0ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, చూడ చైర్మన్ కటారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్, డిప్యూటీ డిఈఓ, ఎంఈఓ సెల్వరాజ్, ఎంఈఓ మోహన్ రావు, హెచ్ఎం ఎస్ సుజాత, స్కూల్ చైర్మన్ కృష్ణమూర్తి, అరుణ్‌శ్రీప్రసాద్, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు వారిపిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దా లనుకుంటే తరచూ పాఠశాలలకు వెళుతూ ఉపాధ్యాయులతో వారి పిల్లల చదువు తీరును అడిగి తెలుసు కోవాలన్నారు. విద్యా ర్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యా యులతో పాటు తల్లిదండ్రులు భాగస్వామ్యం ఎంతో అవసరమని భావించి ప్రభుత్వం ఈ మెగా పిటిఎం 3.0 కార్యక్రమాన్ని నిర్వహి స్తోందన్నారు.పిల్లలు చదివి ప్రయోజకు లైతే వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగు పడు తుం దన్నారు. పిల్లల ప్రతి కదలికపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలన్నారు. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులలో పొట్టితత్వం ఎక్కువగా ఉందని, ఈపోటీలో నెగ్గాలంటే విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన పట్టుదల, కృషి అవసరం అన్నారు. నిరుపేద కుటుంబాల విద్యార్థులకు కూడా కార్పొరేట్ తరహాలో విద్య అందాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఏటా బడ్జెట్లో ఎక్కువ మొత్తంలో విద్యా వ్యవస్థ కోసం ఖర్చు చేస్తోందన్నారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు వినియోగించుకో వాలన్నారు. వివిధ సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను పురోగతిలోకి తీసుకురావడానికి టీచర్లు కృషి చేయాలని, ఇటీవల జిల్లా విద్యార్థులు మాక్ అసెంబ్లీ నిర్వహించి, ముఖ్యమంత్రి ప్రశంసలు అందుకు న్నారని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలు కోరికలను తెలుసుకుని వారిని అభివృద్ధి చేయడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. త్వరలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలెక్టరేట్‌లో మాక్ పిజిఆర్ఎస్ నిర్వహణకు కలెక్టర్ అనుమతితో చర్యలు తీసు కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, సి ఆర్ రాజన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

బ్యాంకు దోపిడీకి యత్నించిన వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు

బ్యాంకు దోపిడీకి యత్నించిన వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - విజయపురం : పన్నూరు స్టేట్ బ్యాంకులో దోపిడీకి యత్నించిన నిందితుని అరెస్టు చేశామని నగరి డీఎస్పీ సైయిద్ మహమ్మద్ అజీర్ తెలిపారు. శుక్రవారం డీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. విజయపురం మండలం ఆలపాకం దళితవాడకు చెందిన అసయ్య కుమారుడు బొబ్బిలి (45) తాగిన మత్తులో ఈ నెల 1వ తేది పన్నూరు బ్యాంక్‌లో దోపిడీకి యత్నించాడు. ముందు, వెనుక ఉన్న సీసీ కెమెరాలతో పాటు మెయిన్ గేట్ తాళాలను ధ్వంసం చేశాడు. మేనేజర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు డీఎస్పీ ఆధ్వర్యంలో నగరి సీఐ భాస్కర్, విజయపురం ఎస్ఐ మహేష్‌బాబు ప్రత్యేకబ ృందంగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం మాధవరం బస్టాండులో నింతుడిని పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. దోపిడీకి ఉపయోగించిన వస్తువును స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్‌కు పంపినట్లు వివరించారు. కేసు దర్యాప్తులో కృషి చేసిన నింద్ర ఎస్ఐ మల్లికార్జున , అయ్యప్ప, గోపి, ఎఎస్ఐ గోవిందరాజులు, శశికుమార్, హరిప్రసాద్, ఏలుమలై, గణేష్‌రెడ్డి, కోటి, రమేష్‌లను డీఎస్పీ అభినందించారు.

అనుమతుల్లేని రియల్ ఎస్టేట్‌లు

- శ్మశానాలనూ వదలని అక్రమార్కులు
- స్పందించని అధికారులు

ప్రజాశక్తి- పలమనేరు రూరల్ (గంగవరం): ల్యాండ్ కన్వర్షన్ గాని, వెంచర్ డెవలప్‌మెంట్ కానీ ఏమీ లేకుండానే రియల్ ఎస్టేట్ వ్యాపారులు లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. ఎలాంటి అను మతులు లేకపోయినా మ్యాప్ ఆధారంగా విక్రయిస్తున్నారు. చివరకు శ్మశానాలనూ చదును చేసి వెంచర్‌లు వేసి విక్రయిస్తున్నారు.. ఈ వ్యాపారం గంగవరం మండల పరిధిలో యథేచ్ఛగా సాగుతున్నా సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

సమాధులు చదును చేసి ఏర్పాటు చేసిన వెంచర్

అనుమతుల్లేని రియల్ ఎస్టేట్‌లు

గంగవరం మండలం పలమనేరు పట్టణానికి దగ్గరగా ఉండటమే కాక జాతీయ రహదారులు ఈ మండలంలో ఎక్కువగా ఉండటంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అడ్డూ అదుపు లేకుండా, అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లు వేసి విక్రయిస్తున్నారు. ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు గాని, డెవలప్‌మెంటు ల్యాండ్ కన్వర్ట్ గాని ఈ అనుమతులు లేకుండా ఇష్టాను సారంగా కేవలం మ్యాపులను చూపించి లక్షలు గడిస్తున్నారు. అయితే అధికారులు మాత్రం ఏమీ తెలియనట్లు మౌనం వహిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

శ్మశానాలనూ వదలని అక్రమార్కులు

మండలానికి కూతవేటు దూరంలో ఉన్న పలమనేరు- మదనపల్లి రహదారి పక్క మొబ్బోళ్లపేట గ్రామం సమీపాన సర్వేనెంబర్ 319, 12 లో వున్న శ్మశాన భూమిని కూడా వదలకుండా వెంచరు, దారి ఏర్పాటు చేసుకొని మూడు ఎకరాల డికెటి భూమిలో వెంచర్ ఏర్పాటు చేసి కేవలం మ్యాప్ చూపించి లక్షల గడిస్తున్నారు. దీనికి ల్యాండ్ కన్వర్షన్ గాని వెంచర్ డెవలప్‌మెంట్ కానీ ఏమీ లేకపోవడమే కాక కేవలం ఖాళీ భూమిని చూపించి ఇప్పటికే లక్షలు గడించారని స్థానికులు పేర్కొంటున్నారు. మబ్బులు పేట గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన శ్మశానం 319, 13 సర్వే నెంబర్లు గతంలో ఉన్న పది సమాధులను సైతం నేలమట్టం చేసి తన వెంచర్ కి దాని కల్పిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.

స్పందించని అధికారులు

శ్మశానం ఆక్రమణపై గతంలో గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు అర్జీల రూపంలో ఫిర్యాదు కూడా చేశారు. అయితే వారు మాత్రం ఏమీ పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి నుండి సుమారు రెండు మీటర్ల తమ వెంచరుకు కొందరు దారి ఏర్పాటు చేసుకొని ప్లాట్లను అమ్మి సొమ్ము చేసుకుం టున్నారని ఆరోపిస్తున్నారు. ఈ వెంచరుకు సైతం వెయ్యి ట్రాక్టర్ల మట్టిని కూడా ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి వేళల్లో చదును చేసుకున్నారని స్థానికులు పేర్కొన్నారు. ఈ వెంచర్ పక్కనే జమ్ము ఒడ్డు నుండి కౌండిన్య నదికి ఉన్న 50 అడుగులు వంక సైతం కలుపుకున్నారని గ్రామస్తులు అంటున్నారు. కేవలం తనకున్న ఒక ఎకరా సెటిల్మెంటు భూమిని చూపి మిగతా మూడు ఎకరాలు డీకేటి భూములలో వెంచరు ఏర్పాటు చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా లేఔట్ ఏర్పాటు చేయాలంటే సంబంధిత అధికారులు వెంచర్‌కు కావలసిన అన్ని అనుమతులు పొందుపరచి అందులో డ్రైనేజీలు, సిసి రోడ్లు ఏర్పాట్లు చేసి అన్ని వసతులు కల్పించి అమ్మకానికి పెట్టాలి.. అయితే ఇక్కడ ఏమీ లేకనే ప్లాట్లు వేయడం విడ్డూరంగా ఉందని ఇదంతా అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని విమర్శి స్తున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం..

శ్మశాన భూమి ఆక్రమణపై మాకు ఫిర్యాదు అందింది. పరిశీలించి తగిన చర్యలు తీసు కుంటాం..

- రేఖ, మండల తహశీల్దారు.

మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

సిఐటియు మహాసభను జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్ గుప్తా

ప్రజాశక్తి- పలమనేరు:

ఈ నెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖ పట్నంలో నిర్వహిం చనున్న సిఐటియు అఖిల భారత 18వ మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్ గుప్తా పిలుపునిచ్చారు. మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గిరిధర్ గుప్తా మాట్లాడుతూ సిఐటియు అఖిలభారత 18వ మహాసభను విశాఖపట్నంలో ఈనెల 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు నిర్వహించ నున్నారని చిత్తూరు జిల్లాలోని కార్మికులు, కర్షకులు, రైతులు, ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. అందరూ నాలుగో తేదీ నిర్వహిస్తున్న బహిరంగ సభకు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సావిత్రి, జయంతి, రాజా, పారిశుధ్య కార్మిక సంఘం అధ్యక్షులురాలు బుజ్జమ్మ, కార్యదర్శులు లోకేష్, నారాయణమ్మ, గీత, లత, శ్యామల , విజయమ్మ పాల్గొన్నారు.

పైకప్పు దశకే పరిమితమైన సామాజిక భవన నిర్మాణం

సామాజిక భవన నిర్మాణం పూర్తయ్యేనా?

- 12 ఏళ్లక్రితం నిర్మాణం ప్రారంభం
- పైకప్పుదశకే పరిమితం
- అధికారులు స్పందించాలని వినతి

ప్రజాశక్తి -శాంతిపురం : శాంతిపురం మండలం సి బండపల్లె పంచాయతీ పరిధిలోని చిన్నూరు గ్రామం లో సామాజిక భవన నిర్మాణం కొద్ది పాటి పనులు చేస్తే నిర్మాణ పనులు ముగుస్తుంది. అయితే భవనం పైకప్పు దశలో ఆగిపోయింది. దాదాపు 12 సంవత్సరాల కిందట నిర్మాణాన్ని ప్రారంభించిన భవనం ప్రస్తుతం పైకప్పు దశను పూర్తి చేశారు. బిల్లుల చెల్లింపులో జాప్యం వల్ల ముగింపు దశ పనులు పూర్తికి నోచుకోలేదని స్థానికులు తెలిపారు. పాలకులు, అధికారులు వెంటనే స్పందించి సమస్యను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి నిర్మాణాన్ని పూర్తి చేసి భవనం ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

పూతలపట్టు సీఐగా గోపి

ప్రజాశక్తి-పూతలపట్టు: పూతలపట్టు సీఐగా గోపి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సీఐగా ఉన్న కృష్ణమోహన్ చిత్తూరు వీఆర్ కు బదిలీ కాగా.. కాళహస్తిలో పని చేసి ఇటీవల విఆర్ కు వచ్చిన.. ఈయన నూతన బాధితులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని.. ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలు పోలీసులకు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు.

బాధ్యతలు స్వీకరించిన సీఐ గోపి

అంగన్‌వాడీ కేంద్రాల మౌలిక వసతులకు రూ.8 కోట్లు: కలెక్టర్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ శాఖ ద్వారా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని వాటిని అర్హులైన పేదలకు మీరు అందించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సు సమావేశ మందిరంలో జిల్లా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనాలను నిర్మించడానికి చర్యలు చేపడుతున్నామని సుమారు 437 పనులు చేపడుతున్నామని అందుకు అవసరమైన జెడ్పీ నిధులు ఎనిమిది కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు అంగన్‌వాడీ కేంద్రాలలో 78 మరుగుదొడ్లు నిర్మిస్తున్నామని, హౌసింగ్ ఆధ్వర్యంలో 43 భవనాలు భవనాలు నిర్మిస్తున్నామని ఆర్‌డబ్ల్యుఎస్ ఆధ్వర్యంలో 496 తాగునీటి పైపులైన్లు పనులు చేపడుతున్నామని తెలిపారు. పోషణ్ అభియాన్, పిఎంఎంయువై, గర్భిణుల సంక్షేమంపై, 0-6 నెలల పిల్లలకు ఆధార్ కార్డు నమోదుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో పీడీ వెంకటేశ్వరి, ఎస్ఇ చంద్రశేఖర్, సీడిపివోలు పాల్గొన్నారు.

అర్ధరాత్రి అరటి తోట ధ్వంసం

- బాధితుడు ఫిర్యాదు
- విచారణ చేపట్టిన పోలీసులు

ప్రజాశక్తి- వికోట : మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో అర్ధరాత్రి అరటి తోటను పూర్తిగా నరికివేసి ధ్వంసం చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు విచారణ చేపట్టారు. బాధితుడి కథనం మేరకు కృష్ణాపురం గ్రామానికి చెందిన రైతు రఘుపతి తన పొలంలో అరటి సాగు చేశాడు. గురువారం అరటి తోటను శుభ్రపరిచి రసాయన, సేంద్రియ ఎరువులను చెట్ల మొదల్లోకి వేసి మట్టితోసి కప్పివేసి వెళ్లారు. యధావిధిగా ఉదయం తోట వద్దకు వెళ్లిన రైతు నేలకొరిగిన అరటి మొక్కలను చూసి దిగ్భ్రాంతికి గురయ్యాడు. గుర్తు తెలియని వ్యక్తులు సుమారు 1000 అరటి మొక్కలను నరికి నేలమట్టం చేశారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన అరటి తోట పూర్తిగా నేల కూలడంతో రైతు కన్నీటి పర్యంత మయ్యాడు. ఈ మేరకు వికోట పోలీసు లకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తోటను పరిశీలించి విచారణ చేపట్టారు. ఈ సంఘటన తెలిసిన గ్రామస్తులు, తోటి రైతులు ఈ సంఘటనకు పాల్పడిన వారిని పోలీసులు గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. పూర్తిగా పంట నష్టపోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు అధికారులకు విన్నవించారు.

నేలమట్టమైన అరటి తోటను పరిశీలిస్తున్న పోలీసులు

బాలిక అనుమానాస్పద మృతిపై పోలీసుల దర్యాప్తు

ప్రజాశక్తి -యాదమరి: యాదమరి పోలీస్ స్టేషన్ పరిధిలో 13 ఏళ్ల బాలిక అనుమానాస్పద మృతి కేసు నమోదైంది. బంగారుపాలెం మండ లం, టేకుమంద పంచాయతీ, జయం తి గ్రామానికి చెందిన దుర్వాసులు భార్య కామాక్షి తన కుమార్తె అమ్ము (13) విషపదార్థం తిని మరణించిన ఘటనపై ఫిర్యాదు చేశారు. కామాక్షి కుటుంబం గత మూడు నెలలుగా యాదమరి మండలం, మాదిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని కెబిసి కాలనీ వద్ద శివశంకర్‌కు చెందిన వ్యవసాయ భూమిలో పశువుల సంరక్షణ చేస్తూ ఆవుల షెడ్‌లో నివసిస్తోంది. కుటుంబ పోషణ కోసం తల్లి దినసరి కూలీ పనులు చేస్తోంది. భర్త మరణించిన తర్వాత ముగ్గురు చిన్న పిల్లల సంరక్షణతో పాటు కుటుంబ పోషణ భారం ఆమెపై పడింది. బాలిక అమ్ము గత కొన్ని నెలలుగా నెలసరి వచ్చిన మొదటి రోజుల్లో తీవ్ర కడుపునొప్పి, రొ వ ు ్మ నొ ప ి ్ప తో బాధపడుతూ ఉండేది. నొప్పి అధికం కావడంతో స్కూల్‌కు హాజరు అయ్యేందుకు కూ డా ఇబ్బందులు ఎదు ర్కొనేది. స్థానిక మెడికల్ షాప్ నుండి తీసుకొచ్చిన మందులతో తాత్కాలిక ఉపశమనం లభించి నప్పటికీ, బాధ ఎక్కువైన రోజుల్లో నేను 'చనిపోతే బాగుంటుంది' అని పలికేదని తల్లి పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈ నెల 3వ తేదీ మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో అమ్ముకు నెలసరి రావడంతో మళ్లీ తీవ్రమైన నొప్పి మొదలైంది. ఆ సమయంలో ఆమె తల్లి మందులు తెచ్చేందుకు యాదమరి సంతకు వెళ్లింది. సుమారు 3.15 గంటలకు షెడ్ యజమాని శివశంకర్ ఫోన్ చేసి బాలిక ఏదో గుళికలు , విషపదార్థం తీసుకున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తూ, నోటినుండి నురగ వస్తోందని తెలిపాడు. కుటుంబ సభ్యులు వెంటనే అమ్మును చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్నా పరిస్థితి విషమించి ఈ నెల 4వ తేదీ రాత్రి 10.34 గంటల సమయంలో బాలిక మరణించింది. బాలిక నెలసరి నొప్పి, శారీరక బాధను భరించలేక ఆత్మహత్యకు పాల్పడి వుంటుందని ఆమె మరణంపై ఎటువంటి అనుమానాలు లేవని తల్లి కామాక్షి పేర్కొంది. ఈ ఘటనపై యాదమరి పోలీసులు శుక్రవారం తగిన విచారణ చేపట్టారు.

మృతి చెందిన బాలిక అమ్ము

వైకల్యం శరీరానికి కానీ మనసుకు కాదు..

ప్రజాశక్తి- ఐరాల: అంగవైకల్యం శరీరానికి కానీ మనసుకు కాదని ఎంఈవో రుష్యేంద్రబాబు పేర్కొన్నారు. ఐరాల మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ ఆవరణలో భవిత కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ ప్రతిభావంతుల దినోత్సవం ఎంఈఓ రుష్యేంద్రబాబు, సమగ్ర శిక్ష అభియాన్ భవిత కేంద్రం సహిత ఉపాధ్యాయులు కవిత, సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వికలాంగులపట్ల తల్లిదండ్రులు అలసత్వం చూపకుండా, భవిత కేంద్రంలో చేర్చాలని ప్రత్యేక ప్రతిభావంతులు ఎంతోమంది ఉన్నత చదువులు చదివి ఉన్నతాధికారులుగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఎంఈఓ రుష్యేంద్రబాబు మాట్లాడుతూ అంగవైకల్యం శరీరానికి కానీ మనసుకు కాదని, డబ్బు కోసమో, ఆస్తి కోసం మేనరికపు వివాహాలు చేసుకోవడం వల్ల దివ్యాంగులుగా పిల్లలు పుడుతున్నారని, దీనిపై అనేక స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయన్నారు. అంగ వైకల్యం ఉందని పిల్లలను ఇంటిలోనే ఉంచు కోకుండా భవిత కేంద్రాలలో చేర్చాలని , రాష్ట్ర ప్రభుత్వం పిల్లల కోసం అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని, వారికి మంచి పోషక ఆహారాలు అందించి, తెలివివంతులుగా తీర్చిదిద్దే విధంగా భవిత కేంద్రాల పని చేస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ఈ భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిత కేంద్రం సహిత ఉపాధ్యాయులు కవిత, సురేష్ మాట్లాడుతూ ప్రతి మండలంలో ఒక భవిత కేంద్రం ఉందని, పిల్లలకు ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, ప్రత్యేక విద్య అందిస్తున్నామన్నారు. అనంతరం ప్రత్యేక ప్రతిభావంతులైన పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లు పంచిపెట్టారు. భవిత విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పిల్లల తల్లిదండ్రులకు, పిల్లలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరినాథ్, పాల్గొన్నారు.

సమావేశంల ఓమాట్లాడుతున్న ముఖ్య అతిథులు

అవార్డు స్వీకరిస్తున్న పీఈఎస్ యాజమాన్యం

పీఈఎస్‌కు నెంబర్ వన్ ర్యాంకు

ప్రజాశక్తి -యాదమరి: ఇండియా స్కూల్ మెరిట్ అవార్డ్స్ -2025 లో భాగంగా శుక్రవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో బెంగళూరులో ఇండియా టాప్ స్కూల్ విన్నర్స్‌ను సత్కరించారు. ఇందులో భాగంగా 2167 పాఠశాలలను సర్వే చేసి,15 రకాల పని తీరులను దృష్టిలోకి తీసు కొని, 400 సిబిఎస్ఇ, ఐసిఎస్ఇ పాఠశాలలను ఎంపిక చేశారు. వీటిలో చిత్తూరు జిల్లాకే పీఈఎస్ పబ్లిక్ పాఠశాల మొదటి ర్యాంకు సాధించారు. దీనికి సంబంధించి ఎడ్యుకేషన్ న్యూస్ నెట్‌వర్క్ సంస్థ చేతుల మీదుగా పీఈఎస్ పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపాల్ వైవి కృష బాబు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి ర్యాంకు పాఠశాలకు గత సంవత్సరం కూడా తీసుకొచ్చారన్నారు. రెండవసారి కూడా పాఠశాలకు మొదటి ర్యాంకు రావడం చాలా గర్వించదగ్గ విషయమని, ఈ ర్యాంకు రావడానికి పిల్లల నైపుణ్యం, తల్లిదండ్రుల తోడ్పాటు, ఉపాధ్యాయుల కృషి, యాజమాన్యం సూచనలే కారణమని కొనియాడారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం వద్దని కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ స్పష్టం చేశారు. శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీ ఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా చిత్తూరు రూరల్ మండలం తుమ్మిందపాళ్యం గ్రామంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలకు సంబంధించి అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. భూ సంబంధిత సమస్యలను వేగంగా పరిష్కరించాలని, ఆర్థికేతర అంశాలకు సంబంధించిన వినతులను రెండు, మూడు రోజుల్లో పరిష్క రించాలన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 54 వినతులు అందాయి. కార్యక్రమంలో తహశీల్దార్ కళ్యాణి, ఎంపీడీవో శ్రీనివాసులు, మండల టిడిపి అధ్యక్షుడు రఘు, ప్రధాన కార్యదర్శి శ్యామ్, నాయకులు జయచంద్ర నాయుడు, మోహన్ రాజ్, మేసక్, వెంకటేష్ యాదవ్, గిరి, పార్టీ నాయకులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

బోరు మరమ్మతులు పర్యవేక్షిస్తున్న ఎంపీపీ, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి

తాగునీటి బోర్లకు జీవం

ఎంపీపీ పర్యవేక్షణలో మరమ్మతులు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా ఉధృతంగా ప్రవహించిన హంద్రీ -నీవా కాలువ నీరు పెద్ద చెరువులో చేరి పంచాయతీకి చెందిన రెండు బోర్లు నీరు సక్రమంగా అందాయి. అయితే హఠాత్తుగా మరమ్మతులకు గురయ్యాయి. దీంతో మండల కేంద్ర ప్రజలు తీవ్రమైన తాగునీటి సమస్యను ఎదుర్కొన్నారు. సమస్యను గ్రహించిన మండల ఎంపీపీ మొగసాల రెడ్డప్ప వెంటనే స్పందించి, మండల గ్రాంట్ నిధులను వినియోగించి పాడైపోయిన బోరుబావుల మరమ్మతులకు ఆదేశాలు జారీ చేశారు. ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో, సర్పంచ్ కొమ్ము వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి మహేష్ ఆధ్వర్యంలో సచివాలయం ముందు ఉన్న బోరుబావిలో కొత్తగా మోటార్, పైపులు అమర్చడంతో పాటు బోరు నుండి ట్యాంక్ వరకూ మెయిన్ పైలైన్‌ను పూర్తిగా మార్చి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ "ప్రజలు నీటి కోసం ఇబ్బంది పడకుండా తక్షణ చర్యలు తీసుకున్నామని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా శాశ్వత చర్యలు కూడా ప్రణాళికలో ఉన్నాయన్నారు. స్థానిక ప్రజలు సమస్యపై వెంటనే స్పందించిన ఎంపీపీ, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మొగసాల రెడ్డప్ప, సర్పంచ్ కొమ్ము వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి మహేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్యసాధనకు నిరంతరం శ్రమించాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: విద్యార్థులు తమ లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. శుక్రవారం పీసీఆర్ జూనియర్ కళాశాల, ఒకేషనల్ కళాశాలలో మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థులు వారి ఆశయ సాధనకు శ్రద్ధతో చదవాలని, ఉపాధ్యాయులు మార్గదర్శకంగా నిల వాలన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచి విషయాల కోసం వినియోగించాలన్నారు. పీసీఆర్ కళాశాలలో ఎంతో మంది గొప్ప వ్యక్తులు చదివారని, కళాశాల పూర్వ వైభవం తేవడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, డీఐఈవో రఘుపతి, ఇన్చార్జ్ ప్రిన్సిపల్ కృష్ణ జ్యోతి, ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ మహేష్, నాయకులు వెంకటేష్ యాదవ్, అట్లూరి శ్రీనివాసులు, మోహన్ రాజ్, సబిత, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: పది పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన 100 డేస్ యాక్షన్ ప్లాన్ మీ వందేళ్ల జీవితం అని మండల పరిషత్ అధికారి చంద్రమౌళి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పొన్న యుగంధర్ పేర్కొన్నారు. శుక్రవారం హెచ్ఎం నాథముని రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన డీఎంపురం ఉన్నత పాఠశాల మెగా పేరెంట్ టీచర్ సమావేశానికి ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 110 మంది తల్లిదండ్రులు, 25 మంది గ్రామ పెద్దలు, కో ఆప్షన్ మెంబర్, పాఠశాల కమిటీ చైర్మన్ భాగ్యరాజు, వైస్ చైర్మన్ సంధ్య చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వి కోట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు. డిగ్రీ కళాశాల భవన నిర్మాణాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారు. డ్రగ్స్, గంజాయి, తదితర మత్తు పదార్థాలకు ఇతర దురలవాట్లకు దూరంగా ఉండాలని హితవుపలికారు. తాగునీటి బోరుకు నూతన మోటార్ ను మంజూరు చేస్తున్నట్టు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బాలక్రిష్ణారెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ రామచంద్ర నాయుడు, రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ రంగనాథ్, మండల టిడిపి అధ్యక్షుడు రాంబాబు నాయుడు, తహశీల్దారు ఉదయ్ సంతోష్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: పులిచెర్ల మండలం కె కొత్తపేట నందవరం ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి, ఎంఈఓలు సి సిద్దరామయ్య పోకల తాతయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: రొంపిచెర్ల మండలం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమానికి పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాక్ అసెంబ్లీ ఎన్నికై అసెంబ్లీలో తన ప్రతిభను ప్రదర్శించినందుకు నిఖిలేష్ సత్యరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్ మధుసూదన్ రెడ్డి, ఎంఈఓ డి శ్రీనివాసులు, కుడా కార్పొరేషన్ డైరెక్టర్ అయ్యూబ్ రమణ, పాఠశాల చైర్మన్ గౌస్ పీర్, రొంపిచెర్ల సర్పంచ్ ఇబ్రహీంఖాన్ పాల్గొన్నారు.

యాదమరి: యాదమరి మండలం వరిగ పల్లె ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్ మీటింగ్ హెచ్ యం.జి.హేమబిందు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, వార్డు ఇన్ చార్జి లక్ష్మీపతి, పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మీ, వైస్ చైర్మన్ శేఖరాణి పాల్గొన్నారు.

చిత్తూరు (యాదమరి): మండలంలోని కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్ లో మెగా పేరెంట్స్ మీటింగ్ ను హెచ్‌యం ఎపి లలిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులు అధికార పార్టీ ప్రతినిధి వల్లేరు అమరనాథ నాయుడు, టిడిపి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోర్తాల్ల రవి, సింగల్ విండో అధ్యక్షులు చిత్ర నాయుడు, స్పెషల్ ఆఫీసర్ రామచంద్ర, ఇన్‌చార్జ్ భాస్కర్ రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ నవీన్ కుమార్, సర్పంచ్ రాధ మురళి, నాయకులు వేణు నాయుడు, పురుషోత్తం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలమనేరు రూరల్ (గంగవరం): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థుల తల్లిదండ్రులు పేరెంట్స్ డేను శుక్రవారం అన్ని పాఠశాలల్లో నిర్వహించినట్లు మండల విద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

ఐరాల: కాణిపాకం ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌కు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఐరాల, పూతలపట్టు మండల అధ్యక్షులు హరిబాబు నాయుడు, దొరబాబు చౌదరి, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్‌మెంట్ కోఆర్డినేటర్ గిరినాయుడు, ఎక్స్ జెడ్పిటిసి బాబురావు నాయుడు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: పిళ్లారి కుప్పం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో తహశీల్దార్ లోకనాథ్ పిల్లి విద్యార్థుల తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు అరుణాచలం, సబర్మతి. విద్యా కమిటీ చైర్మన్ స్థానిక నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

పలమనేరు: పలమనేరు పురపాలక సంఘ పరిధిలో తీర్థం కృష్ణయ్య శెట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కన్నయ్య ఆధ్వర్యంలో మెగా పిటిఎం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ కన్నయ్య శ్రీపురం సీతారామయ్య పాల్గొన్నారు.

పలమనేరు మండలం లో మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0 ను అన్ని ప్రభుత్వ ప్రైమరీ అప్పర్ ప్రైమరీ ఉన్నత పాఠశాలలో, గురుకుల పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారులతో పాటు గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ నాగరాజు , ఆర్బిసి కుట్టి , గిరిబాబు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: రొంపిచెర్ల క్రాస్ లోని ఆదర్శ పాఠశాలలలో జరిగిన 3.0 మెగా పేరెంట్స్ మీటింగ్ లో చిత్తూరు జిల్లా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ పివి రమణ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతిపురం: రాళ్ళబూదుగూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల పి ఎం సి చైర్మెన్ ప్రకాశ్, ప్రధానోపాధ్యాయులు అశోక్, మండల టిడిపి అధ్యక్షుడు నందిగం ఉదయ్ కుమార్, రెస్కో డైరెక్టర్ బసవరాజు పాల్గొన్నారు.

రామకుప్పం: మండలంలోని కెంపసముద్రం, బల్ల, ఏపీ మోడల్ స్కూల్, పంద్యాల మడుగు, కొంగనపల్లి, విజలాపురం, ఆణిగానూరు, వీర్నమల తదితర పాఠశాలల్లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి, కామరాజు నాయక్, నరసింహులు, సీతాపతి, రామ్మూర్తి, చలపతి పాల్గొన్నారు.

కుప్పం: విద్యార్థుల చదువులపై ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు ఉపాధ్యాయులను సంప్రదించి తెలుసుకోవాలని, విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రుల సహకారం కావాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గ పరిధిలోని అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. కుప్పం మండలం పరమసముద్రం కస్తూరిబా గురుకుల పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్లో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. కంగుంది పాఠశాలలో ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జిమ్ దాము ఎంఆర్ సురేష్ పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: చిత్తూరు పట్టణంలోని పి.సి.ఆర్. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తల్లితండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం 3.0" కార్యక్రమానికి ఎస్పీ తుషార్ డూడి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: ఏపీ గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్, కేజీబీవీ కమ్మనపల్లి, తీర్థం జడ్‌పీ హై స్కూల్‌తో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులను ఆహ్వానించి వారితో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమాలకు మండల ఎంఈఓలు జనార్దన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, ట్రైనింగ్ ఎస్సై

బైరెడ్డిపల్లిలో

జయశ్రీ, పోలీసు శాఖ, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఇతర మండల అధికారులు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేశారు.

బంగారుపాలెం: విద్యార్థిని విద్యార్థులకు ఆసక్తిని పెంచే విధంగా విద్యాబోధన చేపట్టాలని ట్రైన్ కలెక్టర్ నరేంద్ర పడాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని మొగిలి మిట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మెగా టీచర్ పేరెంట్స్ సమావేశం ప్రధానోపాధ్యాయు లు చంద్రిక ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జాతీయ క్రీడాకారులు జయప్రకాష్ నాయుడు మండల ప్రత్యేక అధికారి పద్మ డిప్యూటీ తహశీల్దార్ బాబు సబ్ ట్రెజరీ అధికారి, మండల విద్యాశాఖధికారులు నాగేశ్వరావు, రమేష్ ప్రధానోపాధ్యాయులు రాజేంద్రన్ పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: మండలం లోని తూగుండ్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశానికి స్థానిక ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర నాయుడు, పాఠశాల విద్య కమిటీ చైర్మన్ సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రహరీ గోడ ఎత్తును పెంచాలని , పాఠశాలకు నూతనంగా వంటగదిని నిర్మించేందుకు తగిన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేని పలువురు కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ వీటికి తగిన నిధులు మంజూరు చేసి త్వరలో పనులు పూర్తి చేసేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి తరగతిలోనూ ఎంపిక చేసిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమనాయుడు, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, సింగల్ విండో చైర్మన్ మోహన్ నాయుడు, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు స్వామిదాస్, యువ నాయకుడు హరీష్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియాజ్ అలీ, జిల్లా టిఎన్టియుసి అధికార ప్రతినిధి జీవరత్నం, జిల్లా క్రిస్టియన్ సెల్ కార్యదర్శి శాంత్ కుమార్, తదితరుల పాల్గొన్నారు.

తవణంపల్లి: తవణంపల్లి మోడల్ ప్రైమరీ పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ మీటింగుకు ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి హేమలత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్లు, ఎస్ఎంసి సభ్యులు , దాతలు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

అయిల్ ప్యాకెట్ల లారీ బోల్తా

- ప్రమాదస్థలంలో మనుషులపైకి దూసుకెళ్లిన ఆర్‌టిసి బస్సు
- ఒకరు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -కార్వేటినగరం: ఆయిల్ ప్యాకెట్లు తీసుకెళుతున్న లారీ బోల్తా పడిన ప్రాంతంలో చూస్తున్న స్థానికులపైకి ఆర్‌టిసి బస్సు దూసుకెళ్లడంతో ఒకరు మృతి చెందారు.

ప్రమాద స్థలంలో గుమికూడిన ప్రజలు

మరొకరికి తీవ్ర గాయా లయ్యాయి. ఈ సంఘటన ఆర్‌కెవిబిపేట రోడ్డు సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు..చెన్నై నుంచి ఆయిల్ ప్యాకెట్లతో చిత్తూరు వైపు వెళుతున్న లారీ ఆర్‌కెవిబిపేట సమీపానికి చేరుకునే లోపు డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో అకస్మాత్తుగా రోడ్డు పక్కనే ఉన్న కల్వర్టును ఢీకొని బోల్తా పడింది. దీంతో సమీపంలోని ఇందిరా కాలనీకి చెందిన రామలింగం (65), గిరి బాబులు ప్రమాద స్థలానికి చేరుకుని చూస్తున్న సమయంలో తిరుపతి నుంచి వేగంగా వస్తున్న ఆర్‌టిసి బస్సు అతి వేగంగా దూసుకొచ్చి లారీ వద్ద నిల్చున్న వ్యక్తులపై దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో రామలింగం, గిరిబాబుకు తీవ్రగాయాలు అయ్యాయి. ఈ క్రమంలో ఇందిరాకాలనీ వాసులు అక్కడికి చేరుకుని క్షతగాత్రులను 108 వాహనం ద్వారా మండల కేంద్రంలోని సీహెచ్‌సికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి రామలింగం మృతి చెందాడు. తీవ్రగాయాలైన గిరిబాబును మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తీసుకెళ్లాలని సూచించారు. పోలీసులు రామలింగం మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

104 సేవలకు అపూర్వ స్పందన

ప్రజాశక్తి-తవణంపల్లి: తవణంపల్లి మండలం పరిధిలోని మత్యం పంచాయతీ సచివాలయం ఆవరణంలో 104 కు అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మోహన్ వేలు ఆధ్వర్యంలో ఉచిత 104 చికిత్స శిబిరం నిర్వహించి బీపీ, షుగర్, జనరల్ వ్యాధులకు ఉచితంగా చికిత్సలు నిర్వహించి సూచనలు, సలహాలు అందించి మందులు, మాత్రలు పంపిణీ చేశారు. పి శోభ, కే అశోక్ కుమార్ హెచ్ఐవి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి ఝాన్సీ, ఏఎన్ఎం ప్రభావతి, ఆశ కార్యకర్తలు అశ్విని, లక్ష్మి, రేణుక పాల్గొన్నారు.

కళావేదిక ప్రారంభం

ప్రజాశక్తి - రొంపిచెర్ల :

బొమ్మయ్యగారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కళావేదికను ఏసీటీఎస్ వ్యవస్థాపకుడు దశరథ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించినట్లు ప్రధానోపాధ్యాయులు చిన్నయ్య తెలిపారు. విద్యార్థులకు సౌకర్యార్థకంగా కళా వేదిక నిర్మాణానికి రూ.1.25 లక్షలతో ఏసీటీఎస్ విరాళంగా అందజేసింది. దీంతో పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో కళావేదికను నిర్మించారు. అనంతరం ఎంఈఓ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి దాత దశరథ రెడ్డి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హఫీజుల్లా, గుర్రప్ప, శుభాకర్, కళ్యాణి, స్వర్ణలత, సంపూర్ణ, ప్రకాష్, జాఫర్ బాషా, గ్రామస్థులు రమేష్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

సహ చట్టంపై అవగాహన పెంచుకోవాలి: తహశీల్దారు

ప్రజాశక్తి- వి కోట :

ప్రజలు సమాచార చట్టంపై అవగాహన పెంచుకోవాలని తహశీల్దార్ ఉదయ్ సంతోష్ తెలిపారు. సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి 20 ఏళ్ల పూర్తయిన సందర్భంగా సహచట్టంపై రాష్ట్రవ్యాప్తంగా అధికార యంత్రాంగానికి,ప్రజలకు అవగాహన కల్పించాలన్న ప్రభుత్వ ఆదేశంతో వి.కోట తహశీల్దారు ఆధ్వర్యంలో స్త్రీ శక్తి భవనం లోమండల స్థాయి అధికారులకు , ప్రజలకు సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం లాంటిదని ప్రజలు అవగాహన పెంచుకోవాలని తహశీల్దారు ఉదయ్ సంతోష్ తెలిపారు.జవాబుదారీతనం, పారదర్శకతకు పెద్దపీట వేస్తూ తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టాన్ని ప్రతి పౌరుడు తెలుసుకోవాలన్నారు.సహ చట్ట పరిరక్షణ సమితి అధ్యక్షులు గిరిబాబు సహ చట్టాన్ని వినియోగించుకునే విధానం సహ చట్టం పట్ల ప్రజలు తెలుసుకోవాల్సిన మెలకువలు,అధికారులు వ్యవహరించాల్సిన తీరు దరఖాస్తు చేయు విధానం,సమాచారం తీసుకోవడంలో అనుసరించాల్సిన ప్రక్రియను సవివరంగా వివరించారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి పౌరుడు వినియోగించుకుంటే అవినీతి రహిత సమాజ నిర్మాణం నిర్మితమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ మోహన్ రెడ్డి,ఎంఈఓ చంద్రశేఖర్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ అజయ్,మండల అధికారులు స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధులు రమేష్ బాబు, శివరాం, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

లబ్ధిదారులకు గృహ మంజూరు పత్రాల పంపిణీ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ :

మంచి ప్రభుత్వంలో ప్రజలకు మంచి పథకాలు, అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్ పథకంలో భాగంగా శుక్రవారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు కార్యక్రమంలో లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సొంత ఇంటి కలలు నెరవేర్చే దిశగా గృహాల మంజూరు చేయడంతో పాటు, టిడ్కో గృహాలను నిర్మించిన ఘనత టిడిపిదే అన్నారు. లబ్ధిదారులకు ప్రస్తుతం 662 గృహాలను మంజూరు చేస్తున్నామని, మరో దఫాలో మరిన్ని గృహాలు మంజూరు చేస్తామన్నారు. లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, అధికారులు పాల్గొన్నారు.

సవరణ

తేది. 02.12.2025న ప్రజాశక్తి, చిత్తూరు జిల్లా 6వ పేజీ నందు, తిరుపతి 5వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టు ప్రకటనలో O.S.No. 43/2014 అని పొరబాటుగా పబ్లిష్ అయినది. దానిని O.S.No. 43/2024 గా చదువుకోగలరని మనవి.

యు.లక్ష్మణాచారి, యు.రాజశేఖర్
అడ్వకేట్స్, తిరుపతి

సవరణ

తేది. 02.12.2025న ప్రజాశక్తి, చిత్తూరు జిల్లా 6వ పేజీ నందు, తిరుపతి 5వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టు ప్రకటనలో I.A.No. 133/2024లో O.S.No.43/2014 అని పొరబాటుగా పబ్లిష్ అయినది. దానిని O.S.No. 43/2024 గా చదువుకోగలరని మనవి.

యు.లక్ష్మణాచారి, యు.రాజశేఖర్
అడ్వకేట్స్, తిరుపతి

మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జివి రమణ

యుటిఎఫ్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి- యాదమరి: యాదమరి మండల యుటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల యుటిఎఫ్ సమావేశం స్థానిక యుటిఎఫ్ కార్యా లయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జివి రమణ, ఎన్నికల పరిశీలకులుగా ఎస్‌పి బాషా, పర్యవేక్షకులుగా దీనావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల యుటిఎఫ్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా ఎం సురేష్, మండల ప్రధాన కార్యదర్శిగా డిసర్దార్, ఆర్థిక కార్యదర్శిగా పార్థసారధిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ చిత్తూరు జిల్లా సహాధ్యక్షురాలు రహనాబేగం, జిల్లా కార్యదర్శి పంటపల్లి సురేష్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సాధనకుమార్, ఉపాధ్యాయులు తులసి మునెయ్య, రమేష్, శ్రీధర్, చిట్టిబాబు, సుబ్రహ్మణ్యం, శ్రీరాములు, షణ్ముగం, సభ్యులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ పై విమర్శలు తగదు: జనసేన

ప్రజాశక్తి -యాదమరి:

కొన్ని రోజుల క్రితం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ కోనసీమ ప్రాంతంలో చేసిన పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యలపై కొంత మంది తెలంగాణ ప్రజా ప్రతి నిధులు, ఇతర నాయకులు అనవసర మైన ప్రస్తావనలు చేస్తూ, తమ రాజకీయ దురుద్దేశంతో విమర్శలు చేయడం తగదని చిత్తూరు జిల్లా జనసేన నాయకులు ఎం మహేష్ స్వేరో పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ దేశం కోసం, దేశ ప్రజల సంక్షేమం కోసం ఆలోచించే వ్యక్తి అని, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం నిరంతరం ఎంతో కష్టపడుతున్నారన్నారు. అలాంటి గొప్ప నాయకుడిని కొంతమంది పనికిమాలిన మాటలతో అనవసర విమర్శలు చేయడం తగదన్నారు. విమర్శలు చేసిన వారు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే పర్యావసనాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

మహేష్ స్వేరో

ట్రాన్స్ ఫార్మర్ల వర్క్ షాప్ పరిశీలన

ప్రజాశక్తి-కుప్పం:

కుప్పంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వర్క్ షాప్‌ను బిజెపి కుప్పం ఇన్‌ఛార్జ్, రెస్కో డైరెక్టర్ తులసినాథ్ పరిశీలించారు. రెస్కో పరిధిలో మరమ్మతు అయిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఏ విధంగా రిపేరి చేస్తారు; అని అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు నాణ్యతను టెక్నికల్ సిబ్బందితో కలిసి పరిశీలించారు.

ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న ప్రోగ్రామ్ ఆఫీసర్ దేవేందర్‌రెడ్డి

ఆరోగ్యం పట్ల అవగాహన సదస్సు

ప్రజాశక్తి- పలమనేరు రూరల్ (గంగవరం): గంగవరం మండలం మేలుమాయి గ్రామంలో మదర్ థెరిసా విద్యా సంస్థల్లో డిగ్రీ చదువుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి గ్రామస్తులకు ఆరోగ్యంపై ప్రోగ్రామ్ ఆఫీసర్ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని నాణ్యమైన ఆహారాన్ని సకాలంలో తీసుకుంటూ ఆరోగ్య సూత్రాలను పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామస్తులు, ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శైలేష్ జన్మదినం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: వైసిపి రాష్ట్ర కార్య దర్శి మగసాల కృష్ణమూర్తి తనయుడు మొగసాల శైలేష్‌కు జన్మదినం వేడుకలను శైలేష్, రాజులకు శుక్రవారం నిర్వ హించారు. మండలంలోని వైసిపి సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై శైలేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు శైలేష్‌కు, రాజుకు కండువా కప్పి, పూలమాల వేసి ఘన సన్మానం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేయించి, హాజరైన కార్యకర్తలందరికీ స్వీట్లు పంచిపెట్టారు. యువ నాయకుడు శైలేష్ . రాజు లు పార్టీ బలోపేతం కోసం చేస్తున్న కృషిని పలువురు నాయకులు అభినందించారు. వైసిపి శ్రేణులు ఏకతాటిపై సమావేశమైన ఈ వేడుక ప్రాంతంలో రాజకీయ చైతన్యాన్ని ప్రతిబింబించినట్టుగా స్థానికులు అభిప్రాయపడ్డారు.

వేడినీళ్ల గీజర్ వితరణ

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 7 వేల రూపాయలు విలువ చేసి ఒక వేడి నీళ్ల గీజరును దాత లక్ష్మణ్ వితరణ చేశారు. గతవారం ఇదే ఏరియా ఆసుపత్రిలో ఈటీవీ సీరియల్ ఆరో ప్రాణం లో హీరోగా నటిస్తున్న నటుడు లక్ష్మణ్ తన భార్యను డెలివరీ కోసం అడ్మిట్ చేశారు. ఆమె సురక్షితంగా ఒక శిశువుకు జన్మనిచ్చింది .ఈ సందర్భంగా వేడి నీళ్ల సమస్య వుందని అతని దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఆసుపత్రి సూపరింటెండెంటు మమతా రాణి , డాక్టర్ల బృందానికి గీజర్‌ను అందించారు.

కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు స్పందన

ప్రజాశక్తి -యాదమరి: యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం సిఎంసి వేలూరు సౌజన్యంతో నిర్వహించిన కేన్సర్ పరీక్షలకు అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమం యాదమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 9 సచివాలయాలకు సంబంధించి సుమారు 120 మంది మహిళలు గర్భాశయ ముఖ ద్వారా కేన్సర్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ పరీక్షలను వేలూరు సీఎంసి గైనిక్ ఆంకాలజీ విభాగానికి చెందిన హెచ్‌వోడి డాక్టర్ అనిత థామస్ ఆదేశాలతో డాక్టర్ అనన్య, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జమాలుద్దీన్, స్టాఫ్ నర్స్ ఏంజెల్ అరుణ్ కుమార్, అన్బులగన్, మహిళలకు పరీక్షలు నిర్వహించారు. 30 సంవత్సరాలు పైబడి 60 సంవత్సరాల వయసు లోపు ఉన్న మహిళలకు ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ వెంకటప్రసాద్ పర్యవేక్షించి ప్రతి ఒక్కరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎపి డిమీయాలజిస్ట్ శ్రీవాణి, డాక్టర్ అనిల్ కుమార్ లు ఈ స్క్రీనింగ్ ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో యాదమరి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసమూర్తి, పిహెచ్ఎన్ నిర్మలమ్మ, సూపర్వైజర్లు లక్ష్మీపతి, సెల్వరాని, ఎంఎల్ హెచ్పిలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ థామస్

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: ప్రజా సమస్యలే పరిష్కారమే తన లక్ష్యం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. గంగాధర నెల్లూరు మండలం తూగుండ్రం పంచాయతీ గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో పాల్గొన్న ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సంక్షేమం అందిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణనాయుడు, మండల అధ్యక్షుడు స్వామి దాస్, మండల ప్రధాన కార్యదర్శి కోదండ రెడ్డి, శ్రీధర్ యాదవ్, నియాజ్ అలీ, జీవరత్నం, శాంత కుమార్, నీరజాక్షల రెడ్డి, శంకర్, నరసింహనాయుడు, మురళి, సంపత్, రాఘవేంద్ర, ఎంపీడీవో మనోహర్ గౌడ్, ఉపాధి హామి ఏపీవో శ్రీనివాసులు, ఏపిఎం ఫరీద్ మస్తాన్, పంచాయతీ సెక్రెటరీ శిరీష పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

నీటి శుద్ధి యంత్రం వితరణ

ప్రజాశక్తి- పెద్దపంజాణి: మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు అవసరమైన వాటర్ ప్యూరి ఫైర్ ను స్థానిక టిడిపి నేత ఏం.నిరంజన్ రెడ్డి వితరణ చేశారు. శుక్రవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ ఆదేశానుసారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు త్రాగునీటి సమస్య పట్ల కొన్ని రోజుల క్రితం ఉపాధ్యాయులు తెలపడంతో తన వంతుగా 100 లీటర్ల వాటర్ ప్యూరిఫైర్‌ను తన సొంత ఖర్చులతో పాఠశాలలో అమర్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కృషితో నాస్తి దుర్భిక్షం

- మోటివేషనల్ స్పీకర్ నాగప్రసాద్

ప్రజాశక్తి-కుప్పం: ప్రతి విద్యార్థికీ తాను అనుకున్న లక్ష్యాలను సాధించాలనే తపన ఉంటుందని, కానీ వారిలో కొంత మంది మాత్రమే తాము అనుకున్న లక్ష్యం వైపు నిష్టగా పయనించి చివరకు విజయం సాధిస్తారని హైదరాబాద్ మాతృభూమి మోటివేషన్ డైరెక్టర్ నాగప్రసాద్ పేర్కొన్నారు. కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో కుప్పం, గుడుపల్లె, శాంతిపురం రామకుప్పం, వికోట, పలమనేరు లోని ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ ఎంపీసీ విద్యార్థులకు ఉన్నత విద్య , ఉపాధి అవకాశాలపై ఓరియెంటేషన్ నిర్వహిచారు. ఈ సందర్భంగా నాగప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా విద్యార్థి అవరోధాలకు లొంగి కృంగిపోకుండా ఆత్మవిశ్వాసంతో అవరోధాలపై ఆధిపత్యం సాధించగలిగితే విజయం తథ్యం అని పేర్కొన్నారు. విద్యార్థులు నైపుణ్యాలను మెరుగు పరచుకొన్నపుడు మాత్రమే కార్పొ రేట్ ప్రపం చంలో నిలదొక్కుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. బిసియన్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టరు బిసి నాగరాజ్ మాట్లాడుతూ కుప్పం ఇంజినీరింగ్ కాలేజీలో విశ్వవిద్యాలయానికి తగిన విధంగా అన్ని వసతులు ఉన్నాయని వాటిని విద్యార్థులు సద్వి నియోగం చేసుకొని తాము అనుకొన్న లక్ష్యాన్ని సాధిం చాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ బిటెక్ కోర్స్‌ను పూర్తి చేయడానికి కుప్పం ఇంజనీరింగ్ కాలేజీని ఎన్నుకోవడం ద్వారా తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.

దళితుల సమస్యలను సత్వరం పరిష్కరించాలి: ఎంపిపి

ప్రజాశక్తి -వి కోట : మండల పరిధిలోని దళితుల దీర్ఘకాలిక సమస్యలను సత్వరం పరిష్కరించాలని ఎంపీపీ యువరాజ్ అధికారులను ఆదేశించారు. స్థానిక మండల స్త్రీ శక్తి భవనంలో శుక్రవారం ఎంపీపీ యువరాజ్ అధ్యక్షతన మండల ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సమావేశం నిర్వహించారు. వివిధ దళిత సంఘాల ప్రతినిధులు పలు సమస్యలను సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. మండల పరిధిలో దీర్ఘకాలికంగా దళిత శ్మశాన వాటికల హద్దులు చూపకపోవడంతో స్థలాలు అన్యాక్రాంతమయ్యాయని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. శ్మశాన వాటికలకు దారి సమస్యలు, కొన్ని దళితవాడల శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. మురుగునీటి కాలువలు, సిమెంట్ రోడ్లను పూర్తి చేయాలని సభ్యులు కోరారు. దళితుల వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లేందుకు దారి సమస్యలను సత్వరం పరిష్కరించాలని సభ్యులు డిమాండ్ చేశారు. సమావేశానికి వివిధ శాఖల అధికారులు ,బ్యాంకు సిబ్బంది గైర్ హాజరు కావడం పట్ల సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. చింతమాకులపల్లి, యాలకళ్ళు , పాముగానపల్లి, తదితర పంచాయతీలలో దురాక్రమాలకు గురైన దళిత శ్మశాన వాటికల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని తహశీల్దారును సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, వీకోట పిఎసిఎస్ చైర్మన్ నారాయణస్వామి, ఎంఈఓ చంద్రశేఖర్ తోపాటు వివిధ శాఖల అధికారులు వివిధ దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉచిత సంతాన సాఫల్య శిబిరం

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు సాయిరాం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, సంతాన సాఫల్య కేంద్రంలో శుక్రవారం ఉచిత సంతాన సాఫల్య శిబిరం నిర్వహించారు. ప్రజల ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన పెంచడం, ప్రత్యేకంగా వంధ్యత్వ సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలు , దంపతులకు సరైన వైద్య మార్గదర్శకత్వం అందించడం ఈ శిబిరం ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో సాయిరాం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. తరంగిణి గర్భాశయ నిపుణులు స్పెషలిస్ట్ ఐవిఎఫ్ సెంటర్ డాక్టరు పి.వి. వాసవీదేవి స్పెషలిస్ట్ కలిసి సేవలందించారు. పలమనేరు పట్టణంతో పాటు సమీప గ్రామాల ప్రాంతాల నుండి సుమారు మొత్తం 56 మంది మహిళలు ఈ శిబిరంలో పాల్గొని ఉచిత స్కానింగ్, కన్సల్టేషన్, కౌన్సిలింగ్, సెమెన్ అనాలసిస్ పరీక్షలు పొందారు. ప్రతి పేషెంట్‌ను వ్యక్తిగతంగా పరిశీలించిన డా. తరంగిణి , వారి జీవన శైలి, ఆహారపు అలవాట్లు, పీరియడ్స్ సమయంలో జాగ్రత్తలు, ఒత్తిడి ప్రభావం వంటి అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డా. పి.వి. వాసవీదేవి సలహాలిచ్చారు. ఉచిత క్యాంప్‌కు ప్రజలు మంచి స్పందన ఇచ్చినందుకు డా. యుగంధర్ సంతోషం వ్యక్తం చేస్తూ, "పల్లెల్లో ఇంకా వంధ్యత్వంపై అపోహలు ఉన్నాయి. వాటిని తొలగించి, ఆధునిక వైద్యం అందరికీ చేరేలా చేయడం మా బాధ్యత అన్నారు. ఇలాంటి ఉచిత క్యాంప్‌లను భవిష్యత్తులో తరచుగా నిర్వహించి మరింతమంది ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తామని తెలిపారు.